# అద్దంమీద ఆవగింజ

- పూడిపెద్ది నీలవేణి

''శారదా! నను చేరగా... ఏమిటమ్మా సిగ్గా ఎరుపెక్కే లేత బుగ్గా...'' ఈలవేస్తూ హుషారుగా లోపలికొచ్చేడు శ్రీనివాసరావు బండికి తాళం వేసి.

లోపలి వాతావరణం అంత ఆహ్లాదకరంగా అనిపించలేదు. ఎప్పుడూ చిరునవ్వుతో ఎదురొచ్చే భార్యామణి ఈరోజు చాలా సైలెంటుగా ఎందుకుందో అర్థం కాలేదు.

''ఛుపీ సై కహా... దిల్ తడపుతాయహా...'' అంటూ శారదను సమీపించేడు. అశోకవనంలో సీతలా, అలకపాన్పుపై సత్యభామలా, వరాలడిగే కైకలా అనిపించింది శారద ఆ క్షణంలో శ్రీనివాసరావుకి.

''అలిగితివా సఖీ! ప్రియా?'' అంటూ దగ్గరకొచ్చి భుజంమీద చెయ్యివేసేడు. విసురుగా చేతిని తోసి లేచి నిల్చుంది శారద.

''నీ కోల్డ్‌వార్‌కి అర్థం ఏమిటోయ్? యిలా మౌనంగా సతాయించకపోతే అదేంటో చెప్పి, అలక తీర్చించుకుని, ఈ దీనుడ్ని కనికరించకూడదూ'' శ్రీనివాసరావు సున్నితంగా భార్య నడుం మీద చేయి వేసేడు ప్రసన్నురాల్ని చేసుకునేందుకు.

''చాల్లెండి! ఈ శుష్క ప్రియాలు, శూన్య హస్తాలకేం తక్కువ లేదు. మీక్కావలసింది ఓ కప్పు కాఫీ కదా? తెచ్చిస్తాను అలా బుద్ధిగా కూర్చోండి కుర్చీలో!'' అంటూ కడుతున్న పూలమాల విసురుగా టేబిల్ మీదుంచి కిచెన్‌లోకి వెళ్లిపోయింది శారద.

''అయితే నేను కాఫీ కోసమే యింటికొచ్చేననుకుంటున్నావా? నాలుగు రూపాయలు పడేస్తే హోటల్ వాడూ ఇస్తాడు కాఫీ''

''మీరు దేనికొచ్చినా రాగానే కాఫీ యివ్వడం నా కర్తవ్యం! విధి''

''భార్యాభర్తల మధ్య వుండవలసింది హక్కులు, విధులు కాదోయ్. ఆప్యాయత, అనురాగం, ఆపై నమ్మకం అంతే!'' అన్నాడు శ్రీనివాసరావు లుంగీ చుట్టబెట్టుకుంటూ.

''హక్కులు కూడానా నా ముఖానికి! ఏదో యింత తిండి, బట్టా.. అంతే!'' కాఫీ భర్తకందిస్తూ అంది శారద.

''ఏవిటీ, ఈరోజు డైలాగులు చాలా బరువుగా వున్నాయ్? ఈమధ్య తెలుగు టివి సీరియల్స్ ఎక్కువగా చూస్తున్నావోయ్! దాని ప్రభావమే యిదంతా, అవునా?'' నవ్వుతూ కాఫీ కప్పు ఖాళీ చేసేడు.

''అవును! యింట్లో వుండి అఘోరిస్తున్నది ఆ టీవీ ప్రోగ్రామ్సు చూస్తూనే. కావలిసినవీ, ముచ్చటపడ్డవీ చూడ్డానికి మనకేం ఎదురింటి మాధవిగారిలా వీసీపీలూ, విసిఆర్‌లూ లేవు. ఊరంతా తిరిగి రావడానికి ఓ మారుతీ కారూ లేదు!'' ఖాళీ కప్పు భర్తచేతిలోంచి విసురుగా తీసుకొని వెళ్లిపోయింది శారద.

''ఓహో! అదా సంగతి?'' ఇప్పుడు నాకు దొరికింది క్లూ! ఇదన్నమాట నీ కోల్డువార్‌కి అర్థం'' పకపక నవ్వుతూ అన్నాడు శ్రీనివాసరావు.

''నవ్వండి! నవ్వండి. మీకు నవ్వులాట లాగానే వుంటుంది. ఫ్రెండ్ సర్కిల్లో నేనెంత అవమానం పొందుతున్నానో మీకెలా తెలుస్తుందీ? మీకేం హాయిగా ఆఫీసులో వుంటారు రోజంతా!''

''ఇప్పుడు నీకొచ్చిన యిబ్బందీ, అసౌకర్యం ఏంటో నాకర్థం కావడం లేదు''

''అవును! మీకెలా అర్థమవుతుందీ!'' మీకు భార్యను సుఖపెట్టాలనీ, ఆమె కోరికలు తీర్చాలనీ అసలు ఆలోచనేమైనా వుందా? ఎంతసేపూ ఆఫీసూ, ఆఫీసు గొడవలూ, ఇదే మీ లోకం!'' దెప్పిపొ... ధ్వనించింది ఆమె మాటల్లో.

''ఇప్పుడు నీకొచ్చిన లోటేమిటి శారదా? ... ద్దరం, మనకిద్దరు, లోటు లేని జీవితం. ... సంతానం, చల్లని సంసారం'' బుజ్జగింపు... వున్నాయ్ శ్రీనివాసరావు మాటలు.

''ఆ, ఆ, అన్నీ చల్లనివీ, చక్కనివీ! మన... మాత్రం కుత కుతలాడుతూ వేడిగానే వుంటుంది...''

''ఎందుకోయ్ అంతవేడి?'' ముట్టుకుంటే ష... కాని కొట్టదు కదా'' చిలిపితనం చోటుచేసుకుం... శ్రీనివాసరావు గొంతులో.

''దీనికేం తక్కువ లేదు. ఖర్చుగాని సరదాలు ఎన్న... యినా తీర్చుకోవచ్చు. డబ్బుపెట్టి కొనుక్కోడానికే యిబ్బందంతాను!'' దెప్పిపొడుపు వుంది ఆమె



మాటల్లో.

''ఇంతకూ నీకేం కావాలోయ్? చంద్రవంకని తెచ్చి నీ తల్లో తురమాలా? ఆ చుక్కల్ని హారంగా చేసి నీ మెళ్లో వెయ్యాలా? మైసూర్ ప్యాలెస్ రాసిచ్చేమంటావా? ఎవరెస్టు ఎక్కెయ్యాలా? పసిఫిక్‌లో దూకెయ్యమంటావా? అంటూ తెలుగు సినిమా హీరోల్లా పిచ్చి, పిచ్చి ప్రశ్నలూ, ప్రేమ డైలాగులూ ఒద్దుకానీ, నీకేం కావాలో చెప్పు నా చేతనయినంత వరకూ నిన్ను సంతోషపెట్టడం, తద్వారానే ఆనందించడం. అదే కదా నా ధ్యేయం'' శ్రీనివాసరావు హుందాగా అన్నాడు.

''అబ్బో! చిన్నసైజు ఉపన్యాసం బాగానే వుంది. నేను సంతోషించడం, మీరు ఆనందించడం, ఆ పన్లన్నీ జరిగేవి కాదుకాని, నా ఖర్మకి నన్నిలా వదిలేయండి. కొన్ని కొన్ని జీవితాలు యింతే! సరిపెట్టుకోవడంతోనే ఆఖరి మజిలీ చేరిపోతాం'' నిరుత్సాహంతో అంది శారద.

''ఇప్పుడేం అంత కొంపలంటుకునే ఆపదొచ్చిందీ? కాస్త అర్థమయ్యేలా చెప్పొచ్చు కదా!''

''ఇంతలా అడుగుతున్నారు. చెప్పేక నామీద విసుక్కోకూడదు''

''చెప్పవోయ్! విసుగూ లేదు, నసుగూ లేదు. చెప్పు చెప్పు''

''మొన్న మీ దగ్గరకోఆయన వచ్చేడుగా. వాళ్ల టెండరు ఖాయం చెయ్యమనీ, మిమ్మల్ని సంతోషపెడతానంటూ మాట్లాడేడు- ఆ సంగతే! అదే సెటిల్ చేస్తే ఎంచక్కా మనం ఎదురింటి మాధవరావులా ఓ మారుతీ కారైనా కనీసం కొనుక్కోవచ్చు'' సంబరంగా అంది శారద.

''శారదా!'' అరిచినంత పనిచేశాడు శ్రీనివాసరావు.

కాస్త భయం అనిపించినా తమాయించుకుంది శారద.


''ఎందుకలా అరుస్తారు? చెప్పు, చెప్పు అన్నారని చెప్పేను. నాకు తెలుసు మీరు మడికట్టుకున్న మహానుభావులని! మాధవి అంటూనే వుంది మీవారు ఎంత చేతకాని వారని'' అంది శారద.

''ఓహో! యిది ఆవిడగారి హితబోధన్న మాట. యింకేం మంచి మంచి మాటలే వినబడుతున్నాయ్!'' వెటకారంగా అన్నాడు రావు.

''హితబోధా కాదు, అతిబోధా కాదు. నాకు మాత్రం లేదా బుద్ధీ? మీకెవరి సలహా అక్కర్లేదనీ, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నదన్నట్టు వుంటారనీ తెలుసు''

''నువ్వేలా అనుకున్నా నాకు సంతోషమే. నేనలాంటి ఎంగిలి కూడుకు ఆశపడను. హాయిగా కష్టపడి నీతి, నిజాయితీగా సంపాదించుకున్న ఆర్జన ఖర్చుపెట్టుకునే ఆనందం ఆ అక్రమార్జన ఎలాయిస్తుందీ?''





## మీకు తెలుసా?

మనం రోజూ చదివే పత్రికల గురించి ఆరాతీస్తే... దినపత్రికల సంఖ్యలో భారతదేశానిదే అగ్రస్థానం. 2,302 వివిధ దినపత్రికలు మనదేశంలో రోజూ వస్తాయి. 399 దినపత్రికలు టర్కీ దేశంలో వున్నాయి. అత్యంత సర్క్యులేషన్ గల దినపత్రిక పేరు యొమియోరి చింబున్ ఒక్కరోజులో దీని సర్క్యులేషన్ 87లక్షల కాపీలట!

-రాధ

## 22 నెలలకు చేరిన ఉత్తరం

1979 సెప్టెంబర్ నాలుగున మధ్యప్రదేశ్‌లోని 'గుణ' నుండి బాంక్ డ్రాఫ్ట్‌తో వున్న ఒక రిజిస్టర్డ్ ఉత్తరం, కేరళలోని తిరూర్‌కు 1981 ఆగస్టు నాలుగున చేరింది. అలా ఈ ఉత్తరం అడ్రస్ దారునికి చేరేందుకు 22 నెలలు పట్టింది.

-జి.ఎస్.

## బిగ్‌బెన్ మాయ

1945వ సంవత్సరంలో లండన్‌లోని బిగ్‌బెన్ గడియారంలో కొన్ని పావురాళ్ళు గూళ్ళు కట్టుకున్నాయి. వాటి బరువుకి తాళలేక గడియారంలోని చిన్న ముల్లు వేగంగా తిరగడం మొదలుపెట్టింది. అది చూసిన ప్రజలు మొదట ఇదేదో మాయలా ఉందే అని విస్తుపోయారు. ఆ తరువాత అధికారులు గమనించి పావురాళ్ళ గూళ్ళను తొలగించి చిన్న ముల్లును సవరించడం జరిగింది.

## కోడ్ భాష బాధ

ప్రముఖ శాస్త్రజ్ఞుడు ఐజాక్ న్యూటన్ స్నేహితుడు సామ్యుయేల్ సైనెస్‌కి క్రమం తప్పకుండా డైరీ వ్రాసుకునే అలవాటు వుంది. అయితే ఆయన తన స్వంత కోడ్ భాషలో వ్రాసుకునేవాడు. సైనెస్ మరణించిన 120 సంవత్సరాలకుగానీ ఆ కోడ్ భాషను డీకోడ్ చేయలేకపోయారు.

- పి.వి.రమణకుమార్

"చాల్లెండి, చేతకాని వాళ్లు మాట్లాడే మాటలు యిలాగే వుంటాయి. అదృష్టం అందలం ఎక్కిస్తానంటే, బుద్ధి బురదలోకి లాగుతుంది. సిరి వచ్చినప్పుడు మోకాలు అడ్డం పెట్టడం అంటే యిదే. అదృష్టం అనుభవించే యోగం అందరికీ పట్టదు" అక్కసుగా అంది శారద.

"అదే నువ్వు అదృష్టం అనుకుంటే, అలాంటి యోగం నాకొద్దు శారదా! దయచేసి నన్ను ఆ రొంపిలోకి దింపే ప్రయత్నం చెయ్యకు"

"ఇదే మీ ఆఖరి నిర్ణయమా?" అంది శారద.

"ఆ! ముమ్మాటికీ యిదే! యిప్పుడే కాదు, నా నిర్ణయం ఎప్పుడూ ఇంతే"

"ఆ మాధవరావుని చూసైనా నేర్చుకుంటే సరి! అతనికెప్పుడూ ఆర్జన ధ్యాసే! పెళ్లాం కోరాలే కాని దేనికీ వెనుకాడ్డు. నేనూ వున్నానెందుకూ? ఓ అచ్చటా లేదు, ముచ్చటా లేదు. దేన్కైనా పెట్టి పుట్టాలి" గొణుక్కుంది శారద.

"నిజాయితీలో ఎంత సుఖం వుందో నీకెప్పటికైనా తెలుస్తుందోయ్! ధర్మం ఎప్పుడైనా నా గొడుగే! పాపం పిడుగై శపిస్తుంది ఎప్పటికైనా. యిది అనుభవం నేర్పాలి"

"సర్లెండి మీ పాఠాలు వింటూ కూర్చుంటే నాకు పిచ్చెత్తేలా వుంది. పిల్లలు ఆకలంటున్నారు, భోజనానికి రండి. ఏపాటు తప్పినా సాపాటు తప్పదుకదా?" విసురుగా కదిలింది శారద.

"నా నిజాయితీని, నిన్ను కట్నం తీసుకోకుండా పెళ్లి చేసుకున్నప్పుడే మెచ్చుకున్నారు మీ నాన్నగారు. నీ ఆదర్శాలూ, అభిరుచులు తెలుసుకున్న తర్వాత నిన్ను భార్యగా పొందాలనుకున్నాను. కాలేజీలో నీ వాక్చాతుర్యం నన్ను ముగ్ధుణ్ని చేసింది. ఆ ఆశయాలే నన్ను కట్టిపడేశాయి. పెళ్లి చేసుకుంటే యిలాంటి అమ్మాయినే చేసుకోవాలి. అప్పుడు జీవితం నందనవనమే అనుకున్నా. నీలో ఈ ధనకాంక్ష ఎలా పెరిగిందో, ఎందుకు పెరిగిందో నాకర్థం కాదు"

"ఇప్పుడు జీవితం ముళ్ళ డొంకలా వుందా? ధనకాంక్ష కేంవుందీ! అందరూ చేస్తున్న పనే మనం చేస్తాం! మన జీవితం సుఖంగా సాగాలంటే ఆ మాత్రం పనేం తప్పు కాదు. దీపం వుండగానే యిల్లు చక్కబెట్టుకోవాలి. అవకాశాలు ఎప్పుడూ మనిషిని వెతుక్కుంటూ రావు. అవి వచ్చినప్పుడు తిరస్కరిస్తే జీవితంలో ఏం పొందలేం"




"చాలు శారదా! నన్ను మభ్యపెట్టి ప్రలోభంలో ... ప్రయత్నం చెయ్యకు. సాఫీగా సాగిపోతు... సంసారంలో కలతలు సృష్టించకు. ... దూరాన్ని పెంచకు ప్లీజ్! యింతకన్నా నేను చె... లేదు" అన్నాడు రావు.

• • •

శ్రీనివాసరావుకి కంపెనీలో మంచి పేరుంది. ... పనిచేసే వాడు, నిజాయితీపరుడు, ఆఫీసులో... బైట ప్రపంచంలోనూ ఆయన నిజాయితీకి ఆద... ఆయనతోనే సమానంగా పనిచేసే ఎదురింటి మా... రావుకి ధనార్జనే ధ్యేయం! అతని భార్య మా... ఆమెకు నగలు, చీరల మోజు ఎక్కువ. బజారులో... కొత్తగా వచ్చిన నగైనా, చీరైనా ఆమే ముందు... కొనాలి. ఆమెకు మహిళామండలిలో ఓ గుర్తింపు వుంది.

శ్రీనివాసరావు అభిప్రాయంలో మార్పులేదు. శారదా ధోరణిలోనూ మార్పులేదు. వారిద్దరి మ... దూరం ఎక్కువైంది? మాటలు కరువయ్యాయి. జీవితం యాంత్రికంగా గడుస్తోంది. వేళకి అన్నీ స... కూర్చడం, మౌనంగానే చేస్తోంది శారద. ఈ మార్పు శ్రీనివాసరావుకి మానసికంగా కాస్త బాధను కలిగి... చినా, తన నియమాలను, నైతిక విలువలను విడిచి పెట్టలేదు. మనశ్శాంతి కోసం ఎక్కువ సమయం ఆఫీసులోనే గడుపుతూ వుండేవాడు. తరచూ ఆఫీసు పనిమీద టూర్లు వెళుతూ, యింటికి దూరంగా వుండడం అలవాటు చేసుకున్నాడు. శారదలో కూడా ఎలాంటి మార్పు లేదు. పరివర్తనా లేదు. ఆమె పట్టుదల, పంతం విడిచిపెట్టలేదు.

'భర్త- తను, పెళ్లయిన కొత్తలో గడిపిన రోజులు. అతని సరళ స్వభావం, సున్నిత మనస్తత్వం యివన్నీ తనకెంతో యిష్టం. ఎప్పుడూ తనని బాధపెట్టే పని కాని, నొప్పించే మాటకాని చేయలేదు భర్త. నీతికీ, నిజాయితీకి విలువనిచ్చే ఆయన నీడలో తన జీవితం ఎంతో సాఫీగా సాగిపోతోంది. మరిప్పుడిలా తమ మధ్య దూరం? తను కోరిందే అనుకుందాం కాస్త ఓ మెట్టు దిగిరావచ్చు కదా! పోనీ అలా కాకపోతే బుజ్జగించి, నచ్చజెప్పి ప్రసన్నురాల్ని చేసుకోవచ్చు కదా? ఊహూ... అలా ఎందుకుంటుందీ? ఆయన మగవారు, ఆ మాత్రం పురుషాహంకారం వుండొద్దూ! ఆడదే ఎప్పటికైనా లొంగిపోవాలని ఈ మగాళ్ళ ఆలోచన... ధీమా! సరేకానీ, నాకూ వుంది పట్టుదల. ఆయనేనా అన్నిటికీ తట్టుకోగలరు, నేనూ వుండగలను ఆయనతో మాట్లాడకుండా!' శారద మనసులో నిత్యం ఘర్షణ పడుతోంది.

• • •

తెల్లవారి యింకా పొద్దుపొడవ లేదు. మసక, మసకగా వుంది చీకటి. దూరాన కోడికూత వినపడుతోంది. ఎదురింట్లో ఏదో గలాటా వినపడుతోంది.

కిటికీ తెరిచి చూసింది శారద. మాధవరావు ఇంటి ముందు జనం గుమిగూడి వున్నారు. ''ఏమైయుం టుంది చెప్మా'' అంటూ ఆలోచనలో పడిన శారద అప్పుడే వచ్చిన పనిమనిషి రత్తాలుని అడిగింది.

''ఏం రత్తాలూ? మాధవరావుగారి ఇంటిముందు అంత జనం? దొంగతనం ఏం జరగలేదుకదా?''

''దొంగతనమా నా బొందా? ఆయనగారే ఓ దొంగ! మరో దొంగ ఆయనింటికెందుకొత్తాడూ?'' అదోలా చూస్తూ అంది రత్తాలు.

''ఏవిటా పిచ్చివాగుడు!'' మందలింపుగా అంది శారద.

''ఇది నానన్న మాటకాదమ్మగోరూ! దొంగని, దొంగా... అనక దొరని ఎవుళ్ళంటారు? సూటూ, బూటూ ఏసినంతమాత్రాన పెద్దమడిసవుతాడా? అడు చేసిన పనికి ఊరంతా ఒకటే గోల. మీరింటికా డుంటారు, మీకేటి తెల్దు!'' అంది రత్తాలు.

''అసలు సంగతేవిటో చెప్పకుండా ఈ సొదంతా ఏవిటే? అది చెప్పుముందు'' శారద అంది.

'''సంగతికేటుందమ్మగోరూ! ఈయనగారేదో పాజెక్ట్, ఏదో నాకు తెల్దండీ. అది కట్టిత్తామని ఆరెవ రికాడో పెద్దమొత్తమే నొక్కేసినాడంట. అది సీబీ ఓళ్లకి తెలిసిపోనాదంట. ఆ బాబుగారిని టేసనుకాడ కొట్టు కెళ్లినారంట, ఈయమ్మగోరేమో ఊరికే రాగాలు తీత్త న్నారు. మొగోడి పేణాలు డబ్బుకోసరవని ఊ... తేడేత్తే మరేం చేత్తడండి. మన బాబుగారు నిజంగా దేముడేనమ్మగోరూ! ఊళ్లో అంతా అదే అంతారండి. ఎవుళ్లకాడా ఓ కానీ పుచ్చుకోకుండానే అన్ని పన్లు సేత్తారంట. అలాంటోళ్లని బగమంతుడెప్పుడూ సల్లగా సూత్తాడండి. డబ్బుదేంవుందమ్మగోరూ, ఈరోజొస్తాది, రేపోతాది, మల్లెపువ్వులాంటి మనసు మన బాబుగారిది. మాటకున్న యిలువ, మూటకినే దండీ!'' అంటూ రత్తాలు మాట్లాడింది.

తన భర్త ఎంతో ఎదిగిపోయినట్టు ఊహించుకున్న శారద మనసు కకావికలం అయిపోయి అతని రాక కోసం పరితపించింది. 'మాటకి వున్న విలువ మూట కిలేదు' ఎలాంటి నగ్నసత్యం చెప్పింది రత్తాలు. చదువురాని మూర్ఖురాలయినా ఆమెకున్న ఇంగితం తనకి లేకపోయింది. నవ్వుల నదిలో పువ్వుల పడవలా ఆనందంగా సాగిపోయే సంసారంలో తుపాను సృష్టించింది తనే. గడిచిపోయిన కాలం మళ్లీ వెనక్కొస్తుందా? పశ్చాత్తాపంతో ప్రక్షాళనతో దహించుకుపోయిన మనసుని కన్నీళ్లతో కడుక్కుని మంచులో తడిసిన మల్లెపువ్వులా స్వచ్ఛంగా తయారైంది శారద మనసు.

• • •

ఇంట్లోకి అడుగుపెట్టిన శ్రీనివాసరావుకి ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కనిపించింది యింటి వాతావరణం! చేతిలో బ్రీఫ్‌కేస్ అందుకుని చిరునవ్వుతో వీధి గుమ్మంలోనే స్వాగతం పలికిన భార్యను చూస్తే అగమ్యగోచరం అనిపించింది శ్రీనివాసరావుకి. ఏం మాట్లాడకుండా బెడ్రూములోకి వెళ్లి డ్రస్ మార్చుకుని బాత్రూమ్‌లోకి వెళ్లేసరికి వేడినీళ్లు, టవలు సిద్ధంగా వున్నాయి. స్నానం కానిచ్చి, హాల్లోకొచ్చేసరికి భోజనం టేబిల్‌మీద సిద్ధంగా వుంది. అది కలో, నిజమో అర్థం కాలేదు శ్రీనివాసరావుకి. భార్యనేమీ ప్రశ్నించలేదు. ఇలా దూరంగా వుంటూ మధ్య మధ్య వస్తూంటే భార్యలో పరివర్తన వస్తుందా? యిది శాశ్వతమా, తాత్కాలికమా? తుపాను ముందు ప్రశాంతతా యిది? మనసులోనే అనేక రకాల ప్రశ్నలు, బుర్రలో ఆలోచనలు దొలిచేస్తున్నా మౌనంగా భోజనం కానిచ్చేడు.

బెడ్రూములోని నీలం రంగు లైటు వింత శోభని కలుగజేస్తోంది. సాండల్ వుడ్ అగరొత్తులు గదంతా తమ పరిమళంతో మత్తెక్కిస్తున్నాయి. ఎదురుగా గోడ మీద రాధాకృష్ణుల రాసలీల ఏదో కొత్త అందంతో మైపరపిస్తోంది. ఇవన్నీ ఇదివరలో వున్నవే! నాకిప్పుడు కొత్తగా అనిపిస్తున్నాయా? శ్రీనివాసరావు అలసటగా కళ్లు మూసుకుని ఆలోచిస్తున్నాడు. తను టూరులో విన్న మాధవరావు ఉదంతం, శారద కూడా విని వుంటుందా? ఈ మార్పుకి కారణం అదే అయి వుంటుందా? ఏమో! ఏదయితేనేం, శారదలో పరివర్తన శాశ్వతం కావాలి.

మత్తెక్కించే మల్లెల వాసన, గాజుల గలగల, కళ్లు విప్పి చూసిన శ్రీనివాసరావుకి ఎదురుగా పాలగ్లాసుతో నీటుగా ముస్తాబయిన శారద కనిపించింది చిరునవ్వుతో. మసక చీకట్లో ఆమె మరింత అందంగా కనబడింది శ్రీనివాసరావు కళ్లకి.

పాలగ్లాసు శ్రీనివాసరావు చేతికందించి, ఆయన భుజం మీద తలవాల్చి–

''ఇన్నాళ్లూ మీ మంచితనానికీ, మీ మంచి మనసుకూ దూరంగా వుండి ఎంతో విలువైన కాలం వృధా చేసుకున్నాను. నిజంగా నేను మూర్ఖురాలిని. నన్ను క్షమించరూ?'' శ్రీనివాసరావుని వాటేసుకుని చిన్నపిల్లలా ఏడ్చింది శారద.

''ఛ! ఛ! ఆ కన్నీళ్లేమిటి? లే శారదా, లే! మనలో మనకి క్షమాపణ లేమిటి? నువ్వే అన్నావుగా విలువైన కాలం వృధా అయిందనీ, యింకా వృధా చెయ్యడం నాకిష్టం లేదు'' పాలగ్లాసు ఆమెకందిస్తూ అన్నాడు శ్రీనివాసరావు.

ఎన్నో రోజులకి భర్త నుండి వచ్చిన ఆ ఆప్యాయకరమైన పిలుపుకి ఆమె హృదయం పరవశించిపోయింది.

★

## దటీజ్ ఇండస్ట్రీ

'స్వయంవరం' నుంచి 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రంవరకూ హీరోల పక్కన కామెడీ నటుడిగా నటించి పాపులర్ అయిన సునీల్ అటు ప్రేక్షకుల్లో ఇటు చిత్ర పరిశ్రమలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాడు. ఈమధ్య అతన్ని కదిపితే 'నా జోకులు నాకే నవ్వు తెప్పించవు. పైగా ఏ ఆడపిల్ల కూడా ఇష్టపడని అందం నాది. నన్ను ఎలా రిసీవ్ చేసుకుంటున్నారో నాకే అర్థం కావడంలేదు' అన్నాడు సునీల్. దటీజ్ ఇండస్ట్రీ!



## భజన చేసుంటే...

దాదాపు 200 చిత్రాల్లో నటించిన శివాజీరాజాకు ఎందుకోగానీ తగినంత గుర్తింపు రాలేదు. 'అందరికీ భజన చేసుంటే నేను చాలా పాపులర్ అయ్యేవాడినేమో! కానీ నాకు అలాంటివి ఇష్టం వుండవు' అని అక్కసును వెళ్ళగక్కాడు. ప్రస్తుతం టీవీ సీరియల్స్‌లో నటిస్తూ 'టీవీ రంగమే బాగుంది. టీవీకే ఇకనుండి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాను' అంటూ తన నిర్ణయాన్ని తెలిపాడు.

**-శివానంద్.ఎన్**

